

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 208 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 24, జూన్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# విశ్వవ్యాప్తిలో వ్యాపారాల హవా!






- వైద్య వ్యాపారంలో వేల కోట్లు ఆర్జిస్తున్నారు
- వ్యాపారాలు వ్యసనాలై వందల వేల కోట్లు దోచిపెడుతున్నాయి
- కరుకు నోట్ల మోజులో కాలాన్ని మర్చిపోతున్న వ్యాపారస్తులు
- నెలనెలా కోట్ల రూపాయలు అర్జిస్తున్న వ్యాపారస్తులు
- విద్యాసంస్థలను వ్యాపారాలకు వాడుకుంటున్నారు
- పన్నులు చెల్లించని వ్యాపార సంస్థలతక్షణమే చర్యలు తీసుకోవాలి
- తెలుగు రాష్ట్రాల్లో పెరిగిపోతున్న షాపింగ్ మాల్స్
- సంపద లేకుంటే లోకంలో బతకాలంటే లోకువై బతకాల్సిందేనా
- భూకబ్జాదారులది భూముల దందా వాటిని అమ్ముకుంటే కోట్ల దందా
- రైతే అసలైన రారాజు కష్టానికి మాత్రమే ఫలితాన్ని ఆశిస్తాడు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్, (జై భీమ్ డెస్క్) :**

విశ్వ వ్యాప్తిలో వ్యాపారాలు ఉరకలేస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా పరిగణించారు.కుబేరుల వ్యాపార సంస్థల్లో కరుకు నోట్లు కళకళలాడుతుండగా పేదవాళ్ల కంచాల్లో అన్నం మెతుకులకోసం పాకులాటలు కొనసాగుతున్నాయన్నారు.లోకంలో బ్రతకాలంటే వ్యాపారాలు చేయాల్సిందేనానంటూ లేని కోణంలో లోకువై బతకాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.కరుకు నోట్లో మోజులో పడి వ్యాపారస్తులు కాలన్నే మరిచిపోతున్నారన్నారు.బుక్కెడు బువ్వ దొరకక అలమటిస్తున్న పేదవాళ్లు నవ భారత దేశంలో లెక్కలేనంతమంది ఉన్నారన్నారు.వ్యాపారస్తుల ఇండ్లల్లో జరిగే పండుగలకు ఇతర కార్యక్రమాలకు కోట్ల రూపాయల సొమ్మును వృధాగా ఖర్చు చేస్తున్నారన్నారన్నారు.ఆనందాల కోసం జల్సాల కోసం వ్యాపారాల్లో సంపాదించుకున్న సొమ్మును ఖర్చు చేస్తూ ఆనందపడుతున్నారన్నారు.పేదవాడికి బుక్కెడు బువ్వ పెట్టలేని వ్యాపారస్తులు వ్యక్తిగత ఆస్తుల అభివృద్ధిలో మాత్రం ఎక్కడా తగ్గడం లేదన్నారు.రోజువారీగా 10 మాత్రలు మింగే వ్యాపారస్తులు పైస సంపాదన మోజును మాత్రం తగ్గించుకోవడం లేదన్నారు.వ్యాపారాల వ్యసనాలలో పడి వందల వేల కోట్లు ఆర్జిస్తున్నారే తప్ప పదిమంది పేదవాళ్లకు సహాయం చేద్దామనే ఉదార స్వభావాన్ని కనపరచడం లేదన్నారు.సమాజంలో మనం బాగుంటే చాలు మిగతా వాళ్ళు ఏమైపోయినా పర్వాలేదు అనుకునే వాళ్ళు

- మిగతా 2లో..








## తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌కు అరుదైన గౌరవం

- దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్లకు పురస్కారాల పంట
- తెలంగాణ పోలీసుల వెరిఫాస్ట్ యాప్ పాస్‌పోర్ట్‌లో దేశానికి నాయకత్వం వహిస్తుంది
- ధృవీకరణ సామర్థ్యం
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటెలిజెన్స్ బి.శివధర్ రెడ్డి రేపు న్యూఢిల్లీలో అవార్డును అందుకోనున్నారు



6

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి

2



## రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు



- సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం
- నూతన పాలసీ ద్వారా 50 నుంచి లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు

రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా ప్రయత్నించాలన్నారు. సోమవారం సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై ముఖ్యమంత్రి సమీక్షించారు.

- అమరావతి,జూన్23(జై భీమ్ న్యూస్)

7

## రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

- ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల
- నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



2

## పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

- రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి
- హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు
- 28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక
- నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి

7

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# విశ్వవ్యాప్తిలో వ్యాపారాల హవా !

మొదటి పేజీ తరువాయి

వందల్లో 90 శాతం కలరన్నారు.వ్యాపారాల్లో పైస సంపాదన పోటీలుగా మారిపోయి ఒకరిని మించి మరొకరు వ్యాపార సంస్థలను పెంపొందించుకుంటున్నారన్నారు.దేశంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమారుని వివాహానికి సుమారు 5000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దేశ ప్రజలందరూ చూశారన్నారు.ఎటు చూసినా వ్యాపార రంగంలో సంపాదించడంలో వచ్చే సొమ్ము మరి ఎందులో దొరకదనే విషయాలను పసిగట్టిన అధికార ఉద్యోగస్తులు కూడా రహస్య వ్యాపారాలలో రాటు తేలిపోతున్నారన్నారు.రాజకీయ నాయకుల వ్యాపారాలకు కొదువ లేకుండా పోతుందన్నారు.వైద్య వ్యాపారంతో వేలకోట్ల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు.ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా కొనసాగుతున్న ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సంస్థలు పేదవాళ్లకు ఏ రకంగా నైనా ఉపయోగకరం లేవన్నారు.విద్యాసంస్థలలో ఒకే నామకరణం పైన విచ్చలవిడి విద్యాసంస్థలు ఏర్పాటు చేయబడుతూ పరిమితులకు మించి విద్యా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే లక్షలకు పైగా విద్యాసంస్థలు కొనసాగుతుండడం విద్యా వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో గమనించాలన్నారు.నగరాల్లో పెరిగిపోతున్న షాపింగ్ మాల్స్ కొత్త రకపు వ్యాపారాలకు పెట్టింది పేరుగా నిలుస్తున్నాయన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రమాదకరంగా పెరిగిపోతున్న నిక్కర్ వ్యాపారాలకు హద్దు పద్దు లేకుండా పోవడంతో సామాన్య ప్రజలు వాటిని సేవిస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు.చిట్ఫండ్ వ్యాపారాలు సామాన్యుల పాలిట శాపంగా మారిపోతుండడంతో చిట్టీలు కట్టి డబ్బులు పొందుకోలేని సామాన్యులు ప్రాణాలు తీసుకునే పరిస్థితులకు వస్తున్నారన్నారు.ఫైనాన్స్ దందా చిట్టి వ్యాపారాలు ఐటీ నియమాలకు విరుద్ధంగా కొనసాగించబడుతున్నాయన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఎల్ఐసి వ్యాపారాలను చిట్టీల వ్యాపారాలను రియల్ ఎస్టేట్ వ్యాపారాలను ప్రైవేట్ విద్యాసంస్థలలో పార్ట్నర్షిప్ వ్యాపారాలను కొనసాగిస్తున్నారన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా దోపిడీ జరుగుతున్నది హాస్టల్స్ పేరిటనేనని స్పష్టంచేశారు.ప్రత్యక్షంగా పరోక్షంగా వేలకోట్ల రూపాయలు ప్రభుత్వ హాస్టల్స్ పేరుమీద దుబారా ఖర్చులతో అవినీతి దోపిడీ జరుగుతుందన్నారు.రెవెన్యూ శాఖలో పాసుబుక్కులకు భలే గిరాకీ పెరిగిందని ఒకరి భూమి మరొకరిపై ఆధారాలు లేకుండా రాసి పారేస్తున్నారన్నారు.అర్బన్ కార్యాలయాలలో అక్రమ వెంచర్ల దందా విపరీతంగా పెరిగిపోతుండడంతో అక్రమ భవన నిర్మాణాలకు హద్దులు లేకుండా పోతున్నాయన్నారు.అధికారుల వ్యాపారాలు చాటుదందాగా నాయకుల వ్యాపారాలు మాటు దందాగా కొనసాగించుకుంటూ కొదవలేని సంపాదన కోకోల్లలంగా సంపాదిస్తున్నారన్నారు.ప్రభుత్వ సొమ్ము పంపకాలలో దళారీల దందా కార్యాలవారీగా కొనసాగుతుండడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఇసుక దందాకు తలవంచుతున్న కమ్మని సంపాదనను వాటాలవారీగా పంచుకుంటూ నవ్యాపారాలు చేస్తున్నారన్నారు.సాంకేతికంగా దోచుకోవడం సరిపడకపోతే తగాదాలు పడడం ప్రభుత్వ కార్యాలయాల్లో పనికట్టుకుని కొనసాగిస్తున్నారు.అన్నిటికి మించి అవినీతిపరులది అంచనాలకు మించిన దందా కొనసాగుతుండగా మత్తు వ్యాపారాలతో అందినంత దోచుకోకపోతే జీవితాలకు అర్థం లేదనే విధంగా గంజాయి డ్రగ్స్ వ్యాపారాలను కొనసాగిస్తున్నోళ్ళు దినదినానికి పెరిగిపోతున్నారన్నారు.సామాన్య పనులు చేసుకునే కార్మికుల కష్టాన్ని కూడా వ్యాపారస్తులు సగానికి సగంగా దోచుకుంటుండడం ఎక్కడలేని బాధిస్తుందన్నారు.ఆటో కార్మికులు ఆగమైపోతూ జీవితాలను చాలిస్తున్నారన్నారు.వ్యవసాయం వ్యాపారమా జీవన్మరణ పోరాటమా పసిగట్టాల్సింది దేశ ప్రజలేనన్నారు.బంద్రౌతుల్లాగా పనిచేస్తూ వడ్ల గింజలను పండించే రైతు ఏ కులం వాడు ఏ మతం వాడు ఏ జాతి వాడో తెలియదు గానీ రైతు కష్టం కుబేరుల కంచాల్లో సైతం అన్నం మెతుకులై ఆకలి తీరుస్తున్నాయన్నారు.కోటి తిప్పలు కూటి కోసమే నన్నట్లుగా ఎంతటి సిరిసంపదలు కలిగిన సంపన్నులు కూడా దినానికి కనీసం రెండు పూటలా భోజనం చేయాల్సిందేనన్నారు.ప్రభుత్వాను బొల్తా కొట్టిస్తున్న వ్యాపారస్తులు బ్యాంకుల రుణాలను ఎగకొడుతూ ప్రభుత్వ పన్నులను ఎగకోడుతూ వ్యాపారాల పేర్ల మీద అందినంత సంపాదించుకొని వ్యాపారాలు దివాలా తీసాయి అనే సాకులతో ఉడయిస్తున్నారన్నారు.సంపాదనే ముఖ్యం అనుకుంటే సమాజంలో చాలా మార్గాలు వెతుక్కోవచ్చు గాని సమాజం కోసం పనిచేయాలనే తపన వ్యాపారస్తులలో ఏ ఒక్కరికి లేదన్నారు.అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే గొప్పతనాన్ని మరిచి అందరూ నాశనమవ్వాలి నేనొక్కడినే బాగుండాలి అని దరిద్రపు ఆలోచనలతో జీవిస్తున్న వ్యాపారస్తులు లెక్కలేనంతమంది కలరన్నారు.ఏ వ్యాపారస్తుడైన, ఏ ఉద్యోగస్తుడైన,ఏ రాజకీయ నాయకుడైనా సామాన్య ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవగలిగితేదానికి మించిన నీతి ధర్మం మరొకటి ఉండదన్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో భక్తుల నమ్మకాలను సొంతం చేసుకుంటూ సొమ్ము సంపాదించడంలో రాటు దేలుతున్న టెంపుల్స్ అధికారుల ఆస్తులు చూస్తుంటే కొండలు....గుట్టల్లా..... పెరిగిపోతున్నాయన్నారు.ప్రజల నమ్మకాలను వమ్ము చేస్తున్న రాజకీయ నాయకులు సమాజాన్ని స్వార్థంతో పాలిస్తున్నంత కాలం ఇలాంటి దుర్భరమైన స్థితిగతులు నెలకొల్పబడుతూనే ఉంటాయన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పట్టున్న ప్రజానాయకుడు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అనునాయల చుట్టు కూడా వ్యాపారాల అభియోగాలు పెరిగిపోతున్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్ నాయకులారా వ్యాపారాలే ముఖ్యం అనుకుంటే రాజకీయాలకు స్వస్థిపలకంటన్నారు.మొత్తంగా అక్రమంగా వ్యాపారాలు కొనసాగిస్తూ ఎనలేని ఆస్తులు సంపాదించుకుంటున్న అక్రమ వ్యాపారస్తులపై ప్రభుత్వాలు కఠినమైన ఆంక్షలు విధించాలని సూచించారు.ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నుల చెల్లింపులో వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తున్న వ్యాపారస్తులు నాయకులు ఉద్యోగులు బడాబాబులకు చెందిన ఆస్తులను జప్తు చేసే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.పేదవాళ్లకు విధిస్తున్న పన్నులకు గాను ఎక్కువ శాతం మినహాయింపు ఇవ్వాలన్నారు.వ్యాపారం అనేది వ్యాపారం లాగా ఉండాలిగాని పైస సంపాదన వ్యసనంలాగా ఉండకూడదని హితవు పలికారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

**చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలి**

**ఇంకొల్లో డివిఆర్ సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో లోకేశ్**

**బాపట్ల,జూన్23(జై భీమ్ న్యూస్):**

నాణ్యమైన విద్య, ఉపాధి కల్పించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. బాగా చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావాలని కోరారు. విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తేనే మార్పు సాధ్యమని వ్యాఖ్యానించారు. సోమవారం బాపట్ల జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఇంకొల్లు వద్ద డీవీఆర్ సైనిక్ స్కూల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడారు. గురువులు దేవుడితో సమానమని.. అందరిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. తల్లులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పహల్గామ్లో అన్యాయంగా భారత పర్యాటకులను పాకిస్థాన్ ఉగ్రవాదులు చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ టెర్రరిస్టులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. సైనికులను జాగ్రత్తగా చూసుకుని వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మనకు పరీక్షలు పెట్టే దేవుడే.. వాటిని జయించే శక్తిని కూడా ఇస్తారని చెప్పుకొచ్చారు. తెలుగుదేశం 20 సంవత్సరాల పాటు మంగళగిరిలో గెలవలేదని అన్నారు. తాను కూడా మంగళగిరిలో మొదటిసారి పోటీ చేసి ఓడిపోయానని... ఆ తర్వాత ఐదేళ్లు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిచానని గుర్తుచేశారు. తాను ఓడిపోయినప్పుడు ఎందరో హేళన చేశారని.. కానీ తాను బాధపడలేదు... గెలిచి చూపించానని ఉద్ఘాటించారు. ఎవరూ నిరుత్సాహపడొద్దు.. విజయం సాధించి చూపించాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలను తీసుకువచ్చిందని నారా లోకేశ్ అన్నారు. ఇంకొల్లులోని గంగవరం రహదారిలోని మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు నిర్మించిన డీవీఆర్ సైనిక్ స్కూల్ను లోకేశ్ ప్రారంభించారు. విలువలతో కూడిన విద్యను అందించడం కోసమే ఈ సైనిక్ స్కూల్ ప్రారంభించినట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు దేశభక్తిని అలవరుచుకోవాలని సూచించారు. 'ఏపీకి పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు పెట్టుబడులు తీసుకువస్తున్నారు. రాబోయే కాలంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. అన్ని రంగాల్లో ఏపీ మొదటి స్థానంలో ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు సాంబశివరావు, ఎంఎం కొండయ్య యాదవ్, నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

**హైదరాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినెట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు. సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్కు మినిట్స్తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు

అమరావతి : దేశ ప్రజలకు సేవ చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. మోదీ నేతృత్వంలో దేశం అద్భుతమైన పురోగతి సాధించిందని అన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో నిర్వహిస్తున్న 'సుపరిపాలన–తొలి అడుగు' సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం దేశంలోని 50 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సేవలందిస్తోందని చెప్పారు. జీవన్జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ నీటిసరఫరా చేస్తున్నామని వివరించారు. కొవిడ్ సమయంలో కేంద్రం అనేక ముందుజాగ్రత్త చర్యలు తీసుకుందని చెప్పారు. కాశ్మీర్లో ఉగ్రచర్యలకు దీటుగా పాక్కు సమాధానం ఇచ్చిన ఘనత మోడీదని అన్నారు. 'సుపరిపాలన – తొలి అడుగు' సదస్సుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# ప్రత్యేక శానిటేషన్‌తో ప్రజలకు మేలు

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి**




**నాచారం (జై భీమ్ న్యూస్)**

రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని వర్షాకాల సమయంలో ప్రజారోగ్యము పారిశుధ్య విషయంలో కలిగే ఇబ్బందులను సమస్యలను దృష్టిలో ఉంచుకొని అట్టి సమస్యలపై దృష్టి సారించి "ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను డివిజన్ కార్పొరేటర్ శాంతి,సాయి జన శేఖర్ ప్రారంభించడం జరిగింది నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఈ కార్యక్రమాన్ని ఇందిరా నగర్ యందు ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్లోని అన్ని కాలనీల యందు ఈ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఈరోజు నుండి మూడు రోజులు జరుగుతుందని తెలియజేశారు సోమవారం నాచారం లోని ఇందిరానగర్ యందు వీధులను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాల ద్వారా చెత్తను గ్రీన్ వేస్ట్ తొలగించడం జరిగింది రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు ప్రమాదకరంగా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగించడం జరిగింది తెలియజేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇండ్ల నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని ఇంటి నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడకపోయకుండా జిహెచ్ఎంసి ఆటో వారికే అందించడం ద్వారా వర్షాకాలంలో వచ్చే చాలా సమస్యలను అంటువ్యాధు లు విష జ్వరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని ఇందుకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు.ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎంటమాలజీ విభాగము నుండి ఏ ఈ రమేష్ ఈఎఫ్ఏ పరమేష్, యు. బి.డి సూపర్వైజర్ శ్రీనివాస్,రామ్ కి సంస్థ నుండి సూపర్వైజర్ నవీన్ రెడ్డి,డబ్ల్యూ ఎఫ్ఏ గౌరీ జవాన్ సురేష్ ఎస్ ఎఫ్ఏ యాకస్వామి ఇన్చార్జ్ ఎస్ఎఫ్ ఏ భూలక్ష్మి పారిశుద్ధ్య సిబ్బంది బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్ గియాసుద్దీన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

**ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల**

**నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి**

**హైదరాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# సంపాదకీయం

## చమురు కష్టలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యూచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్‌ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపునులు హెచ్చరిస్తున్నాయి.

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

**15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు**

**టెలీఅవివ్,జూన్23(జై భీమ్ న్యూస్):**

ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్టు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్టు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు

**ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు**

**ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం**

**వాషింగ్టన్,జూన్ 23(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు. రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు. జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

## బీసీ రిజర్వేషన్లను తక్షణమే అమలుపరచండి

**అఖిలపక్షం ప్రభుత్వం కలిసికట్టుగా పోరాడాలి**

**కేంద్రం బీసీ రిజర్వేషన్లఅమలుకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**ఇప్పటికీ ఎంతో నష్టపోయాం**

**42 శాతం రిజర్వేషన్లకు అనుకూలంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి**

**బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్, (జై భీమ్ న్యూస్) :**

క్యాబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడం వాయిదా వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిం బాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ లు పెంచిన తర్వాతనే హైదరాబాదులో అడుగు పెట్టాలని తెలిపారు.బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం 18 నెలలు ఆగిన ప్రభుత్వం ఇంకో 18 రోజులు ఆగలేరా? గుర్తుకు చేశారు.వచ్చేనెల నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై యూపీఏ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పోరాడేలా కాంగ్రెస్ కృషి చేయాలని అన్నారు.కులగనలలో బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో తెలంగాణ దేశానికి రోల్డ్ మోడల్ అన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే దేశంలో మళ్లీ ఓల్డ్ మోడల్ అయితుందని దానివల్ల పార్టీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. స్థానిక ఎన్నికలను వాయిదా వేయకపోతే రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాంమని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్లు పెంచే బాధ్యత కాంగ్రెస్ బిజెపి పార్టీలదేనంటు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై అడగాల్సిన కాంగ్రెస్, చేయాల్సిన బిజెపి తమ బాధ్యతలను విస్మరించి బీసీల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలకు వెళితే బీసీల ఆమోదం ఉండదని స్పష్టం చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిందేనని పట్టుబట్టారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయనిమనం ఏదైనా చెందారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని కోరారు. లేదంటే బీసీ సంఘాలు చేస్తున్న పోరాటానికి బీసీ మేధావుల మద్దతు కూడగడతామని పనికి హెచ్చరికలు జారీ చేశారు.

## పరుగు క్రీడలో రాణించిన కానిస్టేబుల్‌ను అభినందించిన సీపీ

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్) :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సాయి రాం గత వారం లో క్లాషిల్లా వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహించిన అతి పెద్ద పరుగు పోటీలో సాయిరాం పాల్గోని సిల్వర్ మెడల్ ను సాధించాడు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సాయిరాం ను అభినందించడంతో పాటు రాబోవు రోజుల్లో మరిన్ని పతకాలను సాధించాలని, క్రీడల్లో రాణించే పోలీస్ క్రీడాకారులను ప్రోత్సాహం అందించడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్ కుమార్, అడ్మిన్ ఆర్.



## నూతన మంత్రిని కలిసిన ఓయూ బహుజననేతలు

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శుభాకాంక్షలు**

**ఘనంగా సన్మానించిన ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు**



**హైదరాబాద్, (జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులుగా నియమించబడిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని సోమవారం రోజు బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి , శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతకుముందు మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయడం జరిగింది అని మంత్రి గారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సంఘం చేసిన పోరాటాన్ని అభినదించారు. ఈ సందర్భంగా మంత్రిని ఓయూకు రావాలని సాదరంగా ఆహ్వానిచడం జరిగింది. అందుకు వారు సమయం ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెంట కృష్ణ, నాయకులు అభి, ప్రక్షాష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

**హైదరాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అంకుషాపూర్ రైతుల సమస్యలపై డిఎఫ్ఓ అధికారిని కలిసిన ప్రవీణ్ కుమార్

**కాంగ్రెస్ కరెంట్ కోతల ప్రభుత్వం**
**డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**ఆసిఫాబాద్ కొమురంభీమ్ జిల్లా జై భీమ్ న్యూస్ :**

ఆసిఫాబాద్ కొమురంభీమ్ జిల్లా కాగజ్ నగర్ రూరల్ మండలం అంకూషాపూర్ గ్రామంలో రైతులు భూమి దున్నుకోకుండా అడ్డుకోవడంతో గ్రామ రైతులందరూ సహాయం చేయాలని కోరడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం కాగజ్ నగర్ లోని ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సుశాంత్ గారిని తన కార్యాలయంలో కలిశారు. అంకుశాపూర్ గ్రామస్థులంతా నిరుపేద కుటుంబాలకు చెందినవారని,వారు కేవలం తిండి కోసమే పంట వేసుకుంటారని,అది కూడా కేవలం ఏడాదికి వర్షాకాలంలో ఒక్కటే పంట వేసుకొని బతుకుతారని పంట వేసుకోకపోతే వారు బతకడం కష్టమని డిఎఫ్ఓ కి వివరించారు. అటవీ చట్టాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. డిఎఫ్ఓ సానుకూలంగా స్పందించి,గ్రామస్థులతో చర్చించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్ ఇఎస్ఐ హాస్పిటల్ ను సందర్శించారు.అక్కడి వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. డాక్టర్ తో మాట్లాడి అక్కడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిర్పూర్ మండల కన్వీనర్ అస్లాం అనారోగ్యంతో సిర్పూర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని పరామర్శించారు. ప్రభుత్వ దవాఖానలో కరెంట్ లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. జనరేటర్ ఉన్నా పనిచేయడం లేదని,హాస్పిటల్ లో పెషెంట్లు కరెంట్ లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 24 గంటల కరెంట్ ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు తప్పడం లేదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని,కరెంట్ కోతల ప్రభుత్వమని విమర్శించారు. నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాం రావు,నక్క మనోహర్,కాశిపాక రాజు,మహిళా నాయకురాలు వరలక్ష్మి,కమల తదితరులు ప్రవీణ్ కుమార్ వెంట ఉన్నారు.






# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం 40 సార్లు రక్తదానం

**మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్రప్రసాద్**

**వరంగల్, (జై భీమ్ న్యూస్) :**

అవసరం కోసం స్నేహం చేసే ఈ రోజులలో, డబ్బులు ఉంటేనే చెంతకు చేరే బంధువులు ఉన్న ఈ రోజులలో, మా ఇంటికి వస్తే ఏం తెస్తారు.. మీ ఇంటికి వస్తే ఏమిస్తారు అని ఎదురుచూసే ఈరోజుల్లో ఏమీ ఆశించకుండా ఒకరికి సాయం చేయడం అంటే ఆశ్చర్యంగానే అనిపిస్తుంది. అలాంటిది కనీసం పరిచయమైన లేని వ్యక్తుల కోసం అసలు చూసి కూడా ఉండని వ్యక్తుల కోసం సహాయం చేయడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఇలాంటి సాయం కాదు ఋణమో తృణమో కాదు ఏకంగా ప్రాణదానం చేసినాడు వరంగల్ జిల్లా " మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ల రాజేంద్ర ప్రసాద్ ". హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో 40వ సారి రక్తదానం చేసినాడు. అసలు తానే రాజేంద్ర ప్రసాద్ అని తానే తమ వారికి ప్రాణదానం చేసినాడని రక్తదానం చేసినాడని పేషంట్లకు గానీ వారి బంధు మిత్రులకి గాని తెలియని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఒకసారి రక్తదానం చేస్తే ఆ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుంది అని నిపుణులు చెబుతుంటారు. ఈ సందర్భంగా ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తాను చిన్ననాటి నుంచి సినీ నటుడు చిరంజీవి గారి అభిమానిని అని చిరంజీవి గారిని ఆదర్శంగా తీసుకొని తాను రక్తదానం చేయడం, బంధుమిత్రులతో కలిసి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ప్రారంభించినట్లు తెలియజేసినారు. ఇప్పటివరకు ఎన్నో రక్తదాన, అవయవదాన కార్యక్రమాలు నిర్వహించాము. ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ఇప్పటికీ 40 సార్లు రక్తదానం చేశానని ఇకపై కూడా ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధమే అంటున్నారు. ఇంకా ప్రజలలో రక్తదాన అవగాహన ఎంతో అవసరం ఉందన్నారు. చాలామంది తమకు, తమ బంధు మిత్రులకి ఆప్తులకు రక్తం అవసరం కలగగానే తనకి ఫోన్ చేసి రక్తం కావాలని అడుగుతుంటారని అలా వారి అవసరాలు తీరిన తర్వాత మళ్లీ ఎవరికి కూడా సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ-యువకులు, ఆరోగ్యంగా ఉన్న అందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదాతలు, రక్తదానం చేసేముందు అందుకు అవసరమైన అన్ని పరీక్షలు చేసుకుని రక్తనిధుల వారు రక్తం తీసుకుంటారు అని తెలియజేసినారు. రక్తదానం చేయడానికి ఏమీ సంకోచించవలసిన అవసరం లేదన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసిన వారము అవుతామన్నారు. ప్రాణదాత అని డాక్టర్ని పిలుస్తుంటారు ఆ కోవకి చెందినవారు రక్తదాతలు అని కొనియాడారు. నేను చిరంజీవిగారిని ఆదర్శంగా తీసుకొని ఇన్నిసార్లు రక్తదానం చేయగలిగి ఎంతో మంది రక్తదానం చేయడానికి ఆదర్శంగా నేను అయినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. నా సేవలను గుర్తించిన ఎన్నో సంస్థలు, రక్తనిధి కేంద్రాలు నాకు రక్తవీర్ బిరుదు ఇచ్చినటువంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. తమ బిడియాలని వీడి ఆపదలో ఉన్న వారికి సాయం చేయడానికి అందరూ ముందుకు రావాల్సిందిగా పిలుపునిచ్చినారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేయడం ద్వారా గుండె జబ్బులు మరియు ఇతర వ్యాధులు రాకుండా నివారించవచ్చునారు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనము కూడా ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు.



# తేజావత్ కవితకు డాక్టరేట్

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్) :**



కాకతీయ విశ్వవిద్యాలయ ఎకనామిక్స్ విభాగ పరిశోధకురాలు తేజావత్ కవిత కు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ తేజావత్ కవిత "ప్రాబ్లెంస్ అండ్ ప్రాస్పెక్టస్ అఫ్ ఇరిగేషన్ ఇన్ తెలంగాణా అన్ ఎవాల్యూషన్ అఫ్ మైనర్ ఇరిగేషన్ (మిషన్ కాకతీయ) అనే అంశం పై విభాగ ఆచార్యులు బి. సురేష్ లాల్ పర్యవేక్షణ లో పూర్తీ చేసారు, మంగాపురం తండా, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లాకు చెందినా డాక్టర్ తేజావత్ కవిత ప్రస్తుతం తొర్రూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెనేషియల్ పాటశాలలో సోషల్ స్టడీస్ టీచర్గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ తేజావత్ కవితను అభినందించారు.

# కేయు భూములను కేటాయించవద్దనీ వీసీకి వినతిపత్రం



**కేయు, (జై భీమ్ న్యూస్) :**

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పరిపాలన భవనంలో యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు యూనివర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేతలు ఈరోజు వైస్ ఛాన్సెలర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బిఆర్ఎస్వి కెయు ఇంచార్జి జెట్టి రాజేందర్, డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ శ్రావణ్, కో కన్వీనర్ శివ, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జయసూర్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు లు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకీ చెందిన పదిహేను ఎకరాల భూములను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి ఆమోదించిన నిర్ణయాన్ని యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తున్నామని, విద్యార్థుల అభిప్రాయం తీసుకోకుండా యూనివర్సిటీ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని అమోదించడం సరైన నిర్ణయం కాదని, ఈ నిర్ణయాల పట్ల యూనివర్సిటీ అదుకారులు విద్యార్థుల అగ్రహానికి గురికాకపోరని, యూనివర్సిటీ అవసరాలు, భవిష్యత్తులో కొత్త భవనాల నిర్మాణం దృశ్య యూనివర్సిటీకి చెందిన భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ఇవ్వవద్దని ఈ సందర్భంగా వారన్నారు. ఈ విషయమై యూనివర్సిటీ అధికారులు వెనక్కి తగ్గనియెడల రానున్న రోజుల్లో యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, యూనివర్సిటీ భూములను కాపాడుకుంటామని వారు తెలిపారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్



**వర్ధన్నపేట, జై భీమ్ న్యూస్**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం గ్రామం పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై వగాహన సదస్సు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ హాజరై మాట్లాడుతూ మాదాకద్రవ్యాలు తీసుకోవడం వలన జరిగే నష్టాల గురించి వివరించనైనది. డ్రగ్స్ వినియోగం సమాజంలో పెద్ద సమస్యగా మారిందని యువత డ్రగ్స్ కి బానిస అయ్యి తమ భవిష్యత్తులు పాడు చేసుకుంటున్నారని మాదక ద్రవ్యాలు ఎవరైనా అమ్మకాలు వినియోగం చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం వర్ధన్నపేట ఏసీపి అంబటి నరసయ్య వర్ధన్నపేట ఎస్ఐలు బి చందర్ మరియు ఎం రాజు మరియు పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యి డ్రగ్స్ నిర్మూలనకు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

# విద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం కరపత్రాన్ని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే 07.07.2025 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 మసాలా పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావునా అర్హులైన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరి పిలుపునిచ్చారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, డిఆర్డిఓ మీనా శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి బి నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు తెలంగాణ యస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్ గారు, కనకన్న తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కి వినతి

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్) :**

జిల్లా కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి, జీవో నెంబర్ 1,10,92,42 లను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి , పెంచిన ఫీజులను నోటీసు బోర్డులో పెట్టకుండా , నియమ నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జాయింట్ కలెక్టర్ ఏ వెంకటరెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్ లో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా ప్రభుత్వ జీవోలను ఉలంగించి విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకుని ఈ విద్యా సంవత్సరం పది నుంచి 20% ఫీజులు పెంచి పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్ లో పెట్టకుండా, విశాలమైన తరగతి గదులు లేకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థను చెప్పుకుంటూ కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవో నెంబర్ 1,10,92,42... ఉల్లంఘించి యదేచ్ఛగా విద్యా వ్యాపారాన్ని జిల్లా కేంద్రంలో కొనసాగిస్తున్నారు దాంతోపాటు పాఠశాలలో షూ ,టై ,బెల్టు, పాఠ్యపుస్తకాలు నోటుబుక్స్, యూనిఫార్మ్ నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ మూడు పువ్వుల వారు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కావున ఈ అంశాలపై తగిన న్యాయిచారణ చేసి కార్పొరేట్ నారాయణ విద్యాసంస్థలు తక్షణ మూసివేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జు జ్యోతి, కసరబోయిన రవితేజలు పాల్గొన్నారు.



# వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి

**జిల్లాలో మొక్కలు నాటే నిర్దేశిత లక్ష్యం చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీఓలతో వన మహోత్సవం మొక్కలను సిద్ధం చేయడంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, మొక్కలు నాటే కార్యక్రమం పై చేస్తున్న ఏర్పాట్లను గురించి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా కుడా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవ నిర్దేశిత మొక్కల లక్ష్యాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 23 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చేయాల్సిన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా సామూహిక మరుగుదొడ్లు, సామూహిక వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇతర గృహాలకు అర్హులైన లబ్ధిదారులు మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓలకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో పాటు ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



## యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు




**ఐనవోలు, (జై భీమ్ న్యూస్) :**

మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, కస్తూర్బా పాఠశాల నందు విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ గురించి అవగాహన సదస్సులో పర్వతగిరి సీఐ బి.రాజగోపాల్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ పై అయన పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన పిల్లలతో మాట్లాడుతూ.. బాగా చదువుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన తెలియజేశారు.హరితహారం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పస్తం శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## నందీశునికి పంచామృతాభిషేకాలు

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్) :**



ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము నందు బహుళ త్రయోదశి సందర్భంగా ప్రదోషకాలం లో శ్రీ నందీశ్వర స్వామికిలి పంచామృతాలతో అభిషేకం చేశారు. ఏక కాలం లో శ్రీ స్వామి వారికి మరియు నందీశ్వరునికి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, సాయి, భక్తులు అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

## డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు

**కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్**



**కన్నాయిగూడెం, జై భీమ్ న్యూస్ :**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్ అదేశాల మేరకు, కన్నాయిగూడెం మండల కేంద్రంలో సోమవారం నాడు స్థానిక ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో అభయమిత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అభయమిత్ర పోలిస్ అంటే ప్రజలకు, సహాయం చేయడానికి వారిలో,భద్రత భావాన్ని పెంపొందించడానికి పోలిసులు రూపొందించిన ఒక కార్యక్రమమని, మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం, పోలిసులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని,మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు జరుగుతాయని, విలువైన జీవితం, ఆరోగ్యం కోల్పోతరాని, సామాజిక జీవితంపై,ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉందని,అలాగే వాహనలు నడుపుతూ హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, సోమవారం నాడు నాలుగు ద్విచక్ర వాహనాలకు 2400 జరిమానా విధించడం జరుగిందని,తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

### నార్సింగిలో డ్రగ్స్ కలకలం

హైదరాబాద్ : హైదరాబాద్ నార్సింగిలో డ్రగ్స్ కలకలం రేపాయి. సోమవారం టీ న్యాబ్, నార్సింగి పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. టీ న్యాబ్ తో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన నార్సింగి పోలీసులు రూ. 30 లక్షల విలువజేసే ఎక్టసి పిల్స్, కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్లో ఒక నైజీరియాన్ సహా ఇద్దరు లోకల్ పెడ్లర్స్ ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు మణికొండలోని ఓ లగ్జరీ ఎ÷-లాట్ లో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడుల్లో పట్టుబడ్డ ముఠా గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. విస్డం ఒనేకా, మణికొండ కి చెందిన గోపిశెట్టి రాజేష్, వెస్ట్ గోదావరికి చెందిన బొమ్మ దేవర వీరరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు. పోలీసుల అదుపులో ఉన్న నైజీరియన్ నకిలీ పాస్ పోర్ట్ తో హైదరాబాద్ లో ఉంటున్నట్లు తెలిపారు పోలీసులు. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు పోలీసులు.మొయినాబాద్ పరిధి అజీజ్ నగర్ లోని ఫాం హౌజ్ లో మే 29న నిర్వహించిన రేవ్ పార్టీకి ఇదే ముఠా డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించారు పోలీసులు.మే 31న మంగళగిరి లో ఫణి రాజ్ అనే వ్యక్తికి 15 గ్రాముల కొకైన్ సరఫరా చేసారని.. ఈ ముఠా నుంచి డ్రగ్స్ కొన్నవారిని గుర్తించామని తెలిపారు పోలీసులు.

## ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే తెలంగాణ పౌరులకు పూర్తి సహాయం

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాలను అనుసరించి, తెలంగాణ ప్రభుత్వం మిడిల్ ఈస్ట్ సంక్షోభాన్ని నిశితంగా పర్యవేక్షిస్తూ, ప్రభావిత ప్రాంతాల నుంచి తిరిగి వచ్చే తెలంగాణ పౌరులకు పూర్తి సహాయాన్ని అందిస్తోంది. సమన్వయంతో కూడిన ప్రయత్నంతో, ఆరుగురు తెలంగాణ విద్యార్థులు నిన్న అర్ధరాత్రి న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. వీరిలో నలుగురు ఇరాన్ నుంచి, ఇద్దరు ఇజ్రాయెల్ నుంచి సురక్షితంగా వచ్చారు. అందరూ హైదరాబాద్‌కు ముందస్తు విమానాలను బుక్ చేసుకోగా, సోమవారం ఉదయం 5:30 గంటలకు హైదరాబాద్ బయలుదేరే వరకు తెలంగాణ భవన్ సిబ్బంది వారికి సహాయం చేశారు. మరో ఏడుగురు తెలంగాణ పౌరులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్‌లోని అమ్మాన్‌కు సురక్షితంగా చేరుకున్నారు. త్వరలోనే న్యూఢిల్లీకి చేరుకోనున్న వీరి కోసం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఇజ్రాయెల్ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేయడం వల్ల ఇబ్బందులు తలెత్తినప్పటికీ, ఈ సవాళ్లను అధిగమించి, ప్రభావిత పౌరులందరికీ సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయాలు, సంబంధిత అధికారులతో తెలంగాణ ప్రభుత్వం నిరంతర సమన్వయంతో పనిచేస్తోంది. స్వదేశానికి వచ్చే ప్రతి తెలంగాణ నివాసికి సకాలంలో సహాయం, సరైన వసతి, తదుపరి ప్రయాణ సౌకర్యం అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పౌరులంతా అధికారిక మార్గాలనే అనుసరించాలని, ధృవీకరించని సమాచారంపై ఆధారపడరాదని సూచనలు జారీ అయ్యాయి. ఈ క్లిష్ట సమయంలో తెలంగాణ ప్రభుత్వం పౌరులకు అండగా నిలుస్తూ వారి భద్రతకు, త్వరితగతిన స్వదేశానికి రప్పించేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తోంది.

## టిబి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**





టిబి లేని సమాజ నిర్మాణమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య సూచన మేరకు ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అంబాల గ్రామంలో నేడు హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంబాల గ్రామంలోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. టీబీ కి గురి అయిన వారి కుటుంబ సభ్యులను ఎక్స్ రే పరీక్షల నిమిత్తం టిబి హాస్పిటల్ హనుమకొండకు 102 ద్వారా పది మందిని రవాణా చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనుమానిత టీబీ లక్షణాలు ఉన్న సుమారు 50 మంది నుండి తెమ్మడ పరీక్షలను సేకరించి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు, క్షయ వ్యాధిగ్రస్తులు కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలకు సహకరించి సకాలంలో మందులు వాడితే రోగం నయమవుతుందన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలు కమలాపూర్ మండలంలో ఈనెల 24న గూడూరు, 25న కానిపర్తి, 26న మాదన్నపేట, 27న శనిగరం, 28న గుండెడు, 30న భీంపల్లి గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ మానస, టీబీ నోడల్ పర్సన్ ప్రభాకర్, ఎస్ టి ఎల్ ఎస్ జనార్ధన్, ఎల్ టి చంద్రమౌళి, ఐ సి టి సి ఎల్ టి విజయ, ఏ ఎన్ ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు శన్ను, కవిత, సరళ, రమాదేవి, ఇందిరా మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 186 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్కాజీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**






అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అవగాహన కార్యక్రమ%శీ% అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు, హనుమకొండ మర్కాజీ ప్రభుత్వ పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలు శరీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అలాగే పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. అపరిచితుల వ్యక్తులు ఇచ్చే వస్తువులు తినుబండారాలు తీసుకోరాదని మరియు అప్రమత్తంగా ఉండాలీ అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జ్ మాట్లాడుతూ, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్ఠతో ముందుకు సాగాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ తిరుపతి, సిబ్బంది , కళాశాల సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది, ఎఫ్ఆర్ఓ రవి కృష్ణ, సైకియాట్రిస్ట్ ప్రహసిత్, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, చైల్డ్లైన్ కోఆర్డినేటర్ భాస్కర్, నషా ముఖ్త్ భారత్ అభియాన్ కో ఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస, స్వర్ణలత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రగ్స్ పై అవగాహన, డ్రగ్స్ పై వ్యతిరేకంగా పిల్లల్లో లో చైతన్యం పెంచే ప్రయత్నం జరిగింది.

# చెదరిపోతున్న ప్రజల ఇంటికల

**ప్రభుత్వ విధానాలతో ఖరీదైన వస్తువుగా ఇల్లు**
**జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు**

**హైదరాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

దేశంలో నిర్మాణరంగం ఖరీదైనదిగా మారుతోంది. ఇనుము, సిమెంట్, ఇసుకల ధరలు పెరగడం, అందుకు తగ్గట్లుగా భూమి, కూలీ రేట్లు కూడా అమాంతంగా పెరగడంతో నిర్మాణ రంగం కుదేలవుతోంది. సొంతంగా ఇంటిని కట్టుకోవాలన్న కల చెదరుతోంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సమీక్షించాలి. అప్పడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు. అందుకే ప్రభుత్వం అందించే ఇంటికోసం పేదలు ఎదురు చూస్తున్నారు. చివరకు వారిచ్చే చిన్ని ఇంటి కోసం ఆశపడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాదిన్నరగా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్థితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కోగలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సమీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణ ల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

# పూర్తి అవినీతిలో కూరుకున్న పార్టీ బిఆర్ఎస్

**రప్పారప్పా ఆ పార్టీ నేతలను జైలులో వేయాలి**
**హరీష్ రావు తప్ప మరెవ్వరూ ఆ పార్టీ నుంచి గెలవరు**
**28న నిజామాబాద్‌కు హోంమంత్రి అమిత్ షా రాక**
**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ వెల్లడి**

**నిజామాబాద్,జూన్23(జై భీమ్ న్యూస్):**

బిఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలను రప్పా,రప్పా జైలులో వేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి ఉదయం బిఆర్ఎస్ ను బెదిరించి సాయంత్రం మిలాఖత్ అవ్వొద్దని సూచించారు. ములాఖత్ అయితే కాంగ్రెస్ కు పుట్టగతులు ఉండవని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో మాజీ మంత్రి హరీష్ రావు తప్ప, ఎవరూ గెలవరు అని చెప్పారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఓటమి తప్పదు అని హెచ్చరించారు. ఈ నెల 29న జిల్లాలో అమిత్ షా పర్యటన చేయనున్నారని ఎంపి అర్వింద్ పేర్కొన్నారు. ఇక్కడి పసుపుబోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారని అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ 29వ తేదీన నిజామాబాద్ జిల్లాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారని తెలిపారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించనున్నారని చెప్పారు. నిజామాబాద్ వేదికగా పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు కొత్త శకం ప్రారంభమైందన్నారు. అలాగే దివంగత నేత డి. శ్రీనివాస్ విగ్రహావిష్కరణ చేయనున్నట్లు వివరించారు. అనంతరం స్థానిక పాలిటెక్నీక్ కళాశాల మైదానంలో రైతు సమ్మేళనం పేరిట కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రూపాయి నాణేనికి రెండు ముఖాల్లా ఉన్నాయి. కేసీఆర్ అవినీతిపై స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో నిండి ఉందని, రూ. 38 వేల కోట్ల ప్రాజెక్టును రూ. 1.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా కేసీఆర్ భారీ మోసం చేశారని పేర్కొన్నారు. దీనివల్ల అధికారులు, రాజకీయ నాయకులు వందల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదన్నారు. ఇకపోతే, కేసీఆర్ తనను తాను ఇంజినీర్, డాక్టర్ అంటూ ప్రాజెక్టును సమర్థించుకున్నా, విచారణకు వచ్చినప్పుడు కేబినెట్‌లో చర్చించి తీసుకున్న నిర్ణయం అని తప్పించుకోవడం చూస్తే బతకడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. 'రాహుల్ గాంధీ గతంలో కాళేశ్వరం పై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు. ఇప్పుడు మాత్రం ఆ విషయాన్ని మర్చిపోయారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు అర్థం చేసుకుని, బీజేపీకి అధికారం అప్పగించేందుకు సిద్ధమవుతున్నారని ధర్మపురి అర్వింద్ అన్నారు.



# ఎన్‌డిఎలో పట్టు పెంచుకుంటున్న టిడిపి

**టిడిపి పట్టుదలతో గట్టెక్కుతున్న పథకాలు**
**ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం ప్రయత్నించే ఛాన్స్**

**అమరావతి,జూన్23(జై భీమ్ న్యూస్):**

ఈ యేడాది జూన్ 12తో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. ఎన్‌డిఎకు ప్రధాన మద్దతుదారు కావడంతో టిడిపికి మళ్లీ కాలం కలసి వచ్చింది. ఇప్పటికే అనేక రకాలుగా మోడీ చంద్రబాబుకు లొంగినట్లుగా ఉన్నారు. లోకేశ్ వెళ్లినా ఢిల్లీలో మంచి ఆదరణ లభిస్తోంది. విశాఖ స్టీల్, విశ్వాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, బనకచర్ల...ఇలా ఒక్కో పథకం గట్టెక్కుతోంది. నిధులు రాబడుతున్నారు. చివరకు విశాఖలో అంతర్జాతీయ యోగా నిర్వహిస్తే మోడీ రాక తప్పలేదు. ఇదో రకంగా ఎపికి బాగా కలసి వచ్చిందనే చెప్పాలి. ఇదే క్రమంలో దివంతంగా ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రకటించడం లోనూ చంద్రబాబు కృషి చేయాలన్న డిమాండ్ వస్తోంది. ఇదే సరైన సమయమని, అంటున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్ కోసం ఇప్పుడుమరోమారు టిడిపి గట్టిగా పట్టబట్టే అవకాశం ఉంది. ఎందరికో భారతరత్న వస్తున్నా..ఎన్టీఆర్‌కు దక్కడం లేదు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావుకు భారతరత్న ఇవ్వాలని టీడీపీ బలంగా కోరుతోంది. ఎన్టీఆర్‌కు భారతరత్న వస్తుందని ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. పంద్రాగస్ట్ నాటికి భారతరత్న పేర్లు ప్రకటిస్తారన్న ప్రచారం ఉంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌కు భారతరత్న లభించేలా టిడిపి పట్టుబట్టే అవకాశం లేకపోలేదు.

# యువతను మోసం చేస్తోన్న కూటమి ప్రభుత్వం

**హామీల అమలులో పూర్తిగా విఫలం**
**యువతపోరు కార్యక్రమంలో వైకాపా సీనియర్ల విమర్శలు**

**శ్రీకాకుళం, జూన్23(జై భీమ్ న్యూస్):**

కూటమి ప్రభుత్వం యువతకు మోసం చేస్తోందని, కూటమి హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని వైకాపా నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ వరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న 'యువత పోరు' కార్యక్రమానికి యువత భారీగా ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. ఎందరో ఉద్యోగులను తొలగించారని, వారందరినీ వెంటనే పునర్నియామకం చేయాలి. తమ హామీలలో 70 శాతం అయినా నెరవేర్చారా..? అంటూ ప్రశ్నించారు. అలాగే ఎమ్మెల్సీ కుంబా రవిబాబు మాట్లాడుతూ.. కూటమి నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెడుతోంది. 20 లక్షల ఉద్యోగాల ప్రకటన, నిరుద్యోగ భృతి వాగ్దానం అన్ని పూర్తిగా వర్ణనాతీతంగా మోసం. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. చంద్రబాబు ఎప్పుడూ ఎన్నికల హామీలు నెరవేర్చే వ్యక్తి కాదని చరిత్రే చెప్పుతోందన్నారు. అలాగే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. యువతను చంద్రబాబు ఘోరంగా మోసం చేశారు. రాష్ట్రంలో వికృత రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి పర్యటనను తప్పుదోవ పట్టించేందుకు అవాస్తవ ప్రచారం జరుగుతోంది. జగన్ టూర్ అనూహ్యంగా జరిగిందన్న పేరుతో పోలీసుల చేత ఆంక్షలు విధించి, ప్రజల మద్దతును అడ్డుకున్నారు. ఈ చర్యలన్నీ ముందుగా పథకం ప్రకారం రూపొందించిన కుట్ర అన్నారు. జగన్ పై వచ్చిన వీడియోలను టీడీపీ ఐటీ సెల్ తయారు చేసిన క్రియేటెడ్ వీడియోలుగా అభివర్ణించారు. జె? భద్రత కలిగిన నాయకుడికి కనీసం ఎస్కార్ట్ లేకపోవడం, రెండు భిన్నమైన వీడియోల్లో సింగయ్యను ఆటోలో, మరొక వీడియోలో 108లో చూపించడమే దుష్ప్రచారానికి నిదర్శనం. ఇది జగన్‌ను బంధించేందుకు చేస్తున్న రాజకీయ కుట్ర మాత్రమే అని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం యోగా పేరుతో వందల కోట్ల వ్యయాన్ని సమర్థించుకుంటూనే, గతంలో 400 కోట్లతో ప్రభుత్వ భవనాలు కట్టడాన్ని దుబారాగా విమర్శించడాన్ని విడ్డూరంగా అభివర్ణించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు వచ్చింది. గ్రామాలకే వెళ్లే ప్రతినిధులను ప్రశ్నించినా తట్టుకోలేకపోతున్నారు. ప్రభుత్వానికి సమయం దగ్గర పడుతోంది అంటూ హెచ్చరించారు.

# డ్రగ్స్ కేసులో నటుడు శ్రీకాంత్ అరెస్ట్

**చెన్నై,జూన్23(జై భీమ్ న్యూస్):**

కోలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నాడు. ఏపీలోని తిరుపతికి చెందిన శ్రీకాంత్ సినిమాలలో నటించాలని చిన్నప్పుడే చెన్నై వెళ్ళిపోయాడు. శ్రీకాంత్ పేరును కాస్త శ్రీరామ్ గా మార్చుకుని చిన్న చిన్నపాత్రల్లో నటిస్తూ రోజా పూలు సినిమాతో హీరోగా తెలుగు, తమిళ లో ఎంట్రీ ఇచ్చాడు. ఒకరికి ఒకరు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని తెలుగు, తమిళ,కన్నడలో పలు సినిమాల్లో నటించి మెప్పించాడు శ్రీరామ్. ఇటీవల హరికథ అనే వెబ్ సిరీస్ లోను అలరించాడు. ఇదిలా ఉండగా ఈ సీనియర్ నటుడిని డ్రగ్స్ కేసులో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో నటుడు శ్రీరామ్ కు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాల సేకరించారు. అనంతరం నుంగంబాక్కం స్టేషన్‌కు శ్రీరామ్ ను తరలించి సుమారు రెండు గంటలుగా విచారిస్తున్నారు చెన్నై నార్కోటిక్స్ ఇంటలిజెన్స్ యూనిట్ పోలీసులు. మాజీ ంఎంఆఓఐ కార్యనిర్వాహకుడు ప్రసాద్ నుండి డ్రగ్స్ కొన్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు శ్రీరామ్ ను అరెస్ట్ చేసారు. ఇప్పటికే ఈ డ్రగ్స్ కేసులో అన్నా డీఎంకే కార్యనిర్వాహకుడు ప్రసాద్ తో సహా మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు. వారిని విచారిస్తున్న సమయంలో వారు ఇచ్చిన సమాచారంతో శ్రీరామ్ ను కూడా అరెస్ట్ చేసి విచారిస్తున్నారు పోలిసులు. తమిళ స్టార్ దర్శకుడు శంకర్ డైరెక్షన్ లో విజయ్ హీరోగా వచ్చిన స్నేహితులు సినిమాలో జీవాతో పాటు కలిసి నటించాడు శ్రీరామ్. శ్రీరామ్ అరెస్ట్ చెన్నై సినీ పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది.

# రక్షణ, అంతరిక్ష రంగంలో భారీగా పెట్టుబడులు

**సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు కేంద్రంగా రాష్ట్రం**
**నూతన పాలసీ ద్వారా 50 నుంచి లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం**
**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి,జూన్23(జై భీమ్ న్యూస్):**

రక్షణ, అంతరిక్ష రంగంలో రాష్ట్రం భారీగా పెట్టుబడులు ఆకట్టుకునేలా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.రక్షణ, ఏరోస్పేస్ రంగంలో నూతన సాంకేతికత, నవీన ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్రంగా మారేలా ప్రయత్నించాలన్నారు. సోమవారం సచివాలయంలో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ 4.0 పై ముఖ్యమంత్రి సమీక్షించారు. నూతనంగా తీసుకువచ్చే పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో రూ.50 వేల కోట్ల నుంచి రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశిరచారు. ఆపరేషన్ సింధూర్‌లో భారతదేశం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిందని, రానున్న రోజుల్లో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ తరహా సాంకేతికతను రక్షణపరంగా వాడుకోవడంతో పాటు... వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేసి, దైనందిన జీవితంలో కూడా ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూచించారు. దేశ రక్షణ, అంతర్గత శాంతి భద్రతలకు సంబంధించి భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని... ఈ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీ దోహదపడాలని సీఎం అన్నారు. నేషనల్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇచ్చేలా పలు మార్పులు సూచించారు. ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షకు హాజరై పలు సూచనలు చేశారు. ఎంఎస్ఎంఈ ఉత్పత్తులకు నాణ్యతా బెంచ్‌మార్క్ :మిగతా రాష్ట్రాల కంటే ఈ రంగంలోని ఎంఎస్ఎంఈలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ఏడాదికి ప్రత్యేకంగా రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంతో పాటు, లాజిస్టిక్స్ సబ్సిడీ వంటివి నూతన పాలసీలో పొందుపర్చాలని సూచించారు. 'ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయాలి. అనుంబంధ పరిశ్రమలలో ఉత్పత్తుల నాణ్యతలో బెంచ్‌మార్క్ ఉండేలా చూడాలి. అలాగే విలువ జోడింపు జరగాలి. మార్కెటింగ్-బ్రాండింగ్ ముఖ్యం. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆశయం సాకారం కావాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రాంతాలవారీగా డిఫెన్స్, ఏరోస్పేస్ పరిశ్రమలు :విశాఖపట్నం-శ్రీకాకుళంలో నావల్ క్లస్టర్.... జగ్గయ్యపేట-దొనకొండ ప్రాంతంలో మిస్సైల్, ఆయుధాల ఉత్పత్తులు.... కర్నూలు-ఓర్వకల్లులో మానవ రహిత విమానాలు, డ్రోన్ల తయారీ... లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్.... పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తిరుపతిని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలని, అలాగే డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నెలకొల్పాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు మడకశిర క్లస్టర్‌లో భారత్ ఫోర్జ్, ఎంఎండబ్ల్యు సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టిన 23 సంస్థలు జాతీయ రక్షణ ఉత్పత్తుల విలువ ఏడాదికి రూ.1.27 లక్షల కోట్లు ఉండగా, ఇందులో రక్షణ రంగానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థల వాటా 73 శాతం కలిగి ఉన్నాయి. 21 శాతం విలువైన ఉత్పత్తులు ప్రైవేట్ రంగం నుంచి వస్తున్నాయి. మిగిలిన 7 శాతం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో ఉత్పత్తి అవుతున్నాయి. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ క్లస్టర్‌లో 23 సంస్థలు, రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెట్టాయి. దీంతో 17 వేల మందికి ఉపాధి లభించింది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, వాణిజ్య-పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్



### ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి ప్రేక్షకులకు మణిరత్నం వినతి

భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.

## వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక



### కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.

## దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం

టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ÷ూఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.

## సితారే జమీన్ పర్.. ఓ మంచి సినిమా

### ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు

ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు.

## చిత్ర పరిశ్రమకు ధైర్యాన్ని ఇచ్చినశేఖర్ కమ్ముల

### సక్సెస్ మీట్‌లో చిరంజీవి ప్రశంసలు

'ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం కష్టమైన ఈరోజుల్లో.. 'కుబేర' లాంటి కథా బలమున్న ఎమోషనల్ సినిమాతో చిత్ర పరిశ్రమకు గొప్ప ధైర్యాన్ని, భరోసాని అందించారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమే 'కుబేర'. ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. దీనికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నా మనసుకు హత్తుకున్న పాత్ర దేవానే. ఓ స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి భిన్నమైన పాత్రలు చేయగల ఒకే ఒక్క నటుడు భారతీయ చిత్రసీమలో ధనుష్ మాత్రమే. శేఖర్ కేవలం తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఒకవేళ ఇలాంటి పాత్రను నన్ను చేయమన్నా నా వల్ల అయ్యేది కాదేమో. ఈ దేవా పాత్రను ధనుష్ అంత సహజంగా ఇంకెవ్వరూ చేయలేరు. ఈ సినిమాతో ఆయన కచ్చితంగా మరో జాతీయ అవార్డు అందుకుంటారని నమ్ముతున్నా. శేఖర్ కమ్ముల ఈ 25ఏళ్లలో తాను అనుకున్న కథలు, పాత్రలతో పది లోపే చిత్రాలే చేశారు. కానీ, వాటినే ఒక్కో ఆణిముత్యంగా చేసుకుంటూ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సినిమాతో నాగార్జునకు ఓ కొత్త దారి తెరుచుకున్నట్లయింది. తనకి ఇక నుంచి ఇలాంటి వైవిధ్యభరితమైన పాత్రలు మరిన్ని వస్తాయి. నేను కూడా తన పంథాలోనే సమంగా ముందుకొచ్చేస్తానని నమ్ముతున్నా. ఈ సినిమాతో రష్మిక నేషనల్ క్రష్ నుంచి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయింది. నటుడు ధనుష్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఆ మహాదేవుడు ఇచ్చిన సినిమా. యాక్షన్ చిత్రాలకు తప్ప ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదనే అపోహను ఈ 'కుబేర'తో పటాపంచలు చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అన్నారు. 'ఈ చిత్రానికి ప్రేక్షకులు తమ మదిలో గొప్ప స్థానమిచ్చారు. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయడానికి నాకు కావాల్సినంత ధైర్యాన్నిచ్చారు' అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. 'ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. ఇందులో నేను, ధనుష్, రష్మిక.. ప్రతి ఒక్కరం పాత్రలమే' అన్నారు హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో రష్మిక, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వి నారంగ్, దేవిశ్రీ ప్రసాద్, తోట తరణి, నికేత్ బొమ్మి, చైతన్య పింగళి, భాస్కర భట్ల, నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

